


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## గుంటూరు పల్నాడు

ఆదివారం 15 ఫిబ్రవరి 2026 - పేజీలు 10


## 22న జిల్లాకు కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి

- నారా కోడూరులో ప్రారంభించనున్న సమృద్ధి కేంద్రం

వివరాలు 3లో...



## తిరునాళ్లకు ముస్తాబైన కోటప్పకొండ

3 లో



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

4 లో
















# తల్లిని కాల్చి చంపిన కూతురు

- తల్లి ప్రవర్తనతో విసిగి పథకం ప్రకారమే హత్య.
- ఉరవకొండ రమ హత్య కేసును చేదించిన పోలీసులు
- పాత్రికేయుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన సీఐ నరహరి నాగమల్లేశ్వరరావు





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తల్లి చెడు ప్రవర్తనతోనే తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని, సోదరుడు కూడా చిన్నతనంలోనే పారిపోయాడని, నిండితురాలైన కుమార్తె కూడా నాలుగు వివాహాలు చేసుకోవాల్సి వచ్చిందని, ఇంకా భరించలేక తల్లి ఉరవకొండ రమాదేవికి నిద్ర మాత్రలు ఇచ్చి మత్తులోకి వెళ్లాక కుమార్తె గోలి లక్ష్మి పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిందని.. రమాదేవి హత్య కేసు వివరాలను వెల్లడించారు పట్టణ సీఐ నరహరి నాగమల్లేశ్వర రావు. శనివారం ఆయన పాత్రికేయు లకు తెలిపిన వివరాల ప్రకారం....తన చిన్న తనం నుండి తన తల్లి అయిన ఉరవకొండ రమా ప్రవర్తన చెడుగా వున్న మనిషి అని అందు వలన ఆమె భర్త అనగా నిందితురాలి తండ్రి కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ తరువాత కూడా ఆమె విచ్చలవిడితనం చూడలేక మృతురాలి కుమారుడు 18 సం“ వయస్సు లో ఇంటి నుండి పారిపోయినట్లు ఇప్పటి వరకు అతని జాడ తెలియలేదన్నారు .అలానే మృతురాలి ప్రవర్తన వల్ల ఆమె కుమార్తె అయిన నిందితురాలు ఇప్పటి వరకు నాలుగు వివాహాలు చేసుకొనవలసి వచ్చినదని తన కాపురం లో గొడవలకు ఇంతకు ముందు భర్తలను వదిలివేయడానికి కూడా తల్లే కారణమని, అలానే తనని భర్తను వదిలి వచ్చి వ్యభిచారము చేయమని వేదిస్తూ ఉందన్నారు .ఈ వేదింపులు చిన్నప్పటి నుండి భరించి ఇంకా ఇలానే ఉంటే తనకు తన పిల్లలకు భవిష్యత్తు ఉండదని భావించి తల్లిని హత్య చేయాలి అని నిర్ణయించుకొందన్నారు ఈ నెల 7 న పట్టణంలోని మృతురాలి వద్దకు వచ్చి తేది 8 న ఉదయం 10 మత్తు టాబ్లెట్స్ ను తల్లికి టి లో కలిపి ఇవ్వగా ఆమె ఆ టి తాగి మత్తులోకి వెళ్ళింది. మధ్యాహ్నం తరువాత ఇంటి నుండి వెళ్ళి పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పెట్రోల్ బంక్ నందు వాటర్ బాటిల్ లో రూ 100లకు పెట్రోల్ కొట్టించుకొని వచ్చి టాబ్లెట్స్ మత్తులో ఇంట్లో మంచం పైన నిద్రపోతున్న తన తల్లి పై తెచ్చిన పెట్రోల్ ను పోసి అగ్గిపెట్టి తో నిప్పు అంటించి ఇక్కడ నుండి పారిపోయానని నిందితురాలు పేర్కొన్నట్లు పోలీసులు వివరించారు. ఇప్పటివరకు సేకరించిన సాక్ష్యాధారాలు ఈ హత్య మృతురాలి కుమార్తె అయిన గోలి లక్ష్మీ చేసినట్లుగా ప్రాధమికముగా నిరూపణ కావడం తో ఈనెల 14వ తేదీన తెనాలి నుంచి లక్ష్మిని అరెస్టు చేశామన్నారు.నిందితురాలిని కోర్టులో హాజరు పరుస్తున్నామని తెలిపారు .ఈ కేసు దర్యాప్తులో చురుకుగా పాల్గొని త్వరగా కేసు ను ఛేదించడం లో ప్రధాన పాత్ర పోషించిన ఎస్ ఇ లు పవన్ కుమార్,పోలి రాజు, సిబ్బంది వీరాంజనేయులు రాజు లను అభినందిస్తూ వారికి రివార్డ్ నిమిత్తము సిఫారసు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# ప్రజలను మోసగించే బడ్జెట్

## సిపిఐ నేత జంగాల అజయ్ కుమార్ విమర్శ



**గుంటూరు మేజర్ న్యూస్:** అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ఊహాజనితమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఒక్క గ్యారెంటీ కూడా ఈ బడ్జెట్‌లో ప్రతిబింబించలేదని ఆయన విమర్శించారు. బడ్జెట్‌లో మాటలు కోటలు దాటినా, అమలులో మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ముఖ్యంగా అల్లాడిపోతున్న రైతాంగానికి కనీస కేటాయింపులు కూడా చేయకపోవడం ద్వారా ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరిని బయటపెట్టిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ గాల్లో కలిసిపోయిందని పేర్కొన్నారు. అలాగే చదువుకున్న నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పినా, బడ్జెట్ కేటాయింపులు మాత్రం ఆ దిశగా లేవని విమర్శించారు. “తల్లికి వందనం”, “అన్నదాత సుఖీభవ” వంటి పథకాల పేర్లు వినిపించినా, వాటికి తగిన నిధులు లేకపోవడం స్పష్టమైందన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ ప్రజలను వంచించే, మోసగించే బడ్జెట్ అని, అవసరమైన వర్గాలకు సరైన కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జంగాల అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# చిరంజీవిని మించిన నటుడు లేరు


**చింతా శివ**



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: మెగాస్టార్ చిరంజీవి నటించిన, అనిల్ రావిపూడి దర్శకత్వంలోని ‘మన శంకర వరప్రసాద్ గారు‘ చిత్రం సంక్రాంతికి విడుదలై, బ్లాక్ బస్టర్ విజయం సాధించింది. ఈ సందర్భంగా అన్నయ్య చిరంజీవి ని ఆంధ్ర రాష్ట చిరంజీవి యువత ఉపాధ్యక్షులు చింతా సాంబ శివరావు (శివ) హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ... 7 రోజుల్లోనే రూ. 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన చిత్రం ఇది. చిత్రాన్ని ఆదరించిన అభిమానులకు చిరంజీవి ఈ చిత్రాన్ని అంకితం చేయటం అభిమానులుగా ప్రతి ఒక్కరూ గర్వపడుతున్నారని శివ హర్షం వ్యక్తం చేశారు. సినిమా ఫ్లాప్ అయితే.. నేను ఎవరిని నిందించను. నేను ఒక్కడినే భరాయిస్తా అంటూ... ప్రీ రిలీజ్ వేడుకల్లో చిరంజీవి చెప్పిన మాటను ఈ సందర్భంగా శివ గుర్తు చేశారు. గొప్ప మనసున్న “మగమహారాజు“ మెగాస్టార్ చిరంజీవి అని శివ ప్రశంసించారు. తన అభిమాన నటుడు చిరంజీవిని కలవడం పూర్వజన్మ సుకృతం అని శివ సంతోషం వ్యక్తం చేశారు.

# మెడికల్, ఫార్మా మాఫియాపై

# రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిపిఐ పిలుపు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** మెడికల్, ఫార్మా మాఫియా పై రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిపిఐ పిలుపు నిచ్చింది. రాష్ట్రంలో మెడికల్ మాఫియా ను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఔషధ తనిఖీ అధికారి కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా పిడుగురాళ్ల డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద శనివారం సిపిఐ నాయకులు నిరసన చేపట్టారు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించి విచ్చలవిడిగా నాసిరకం మందులను మార్కెటింగ్ చేస్తున్న డ్రగ్ మాఫియాను అరికట్టడంలో విఫలమైందని సిపిఐ జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ఆరోపించారు. నాణ్యతలేని బోగస్ మందులు మార్కెట్ లో విచ్చలవిడి అమ్మకాలతో ప్రజల జీవించే హక్కుపై పరోక్ష దాడి చేస్తున్నట్లు నియోజకవర్గ పార్టీ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి తెలిపారు. కార్పొరేట్ వైద్యశాలల దోపిడీపై స్వతంత్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లాబ్ సెంటర్లలో పరీక్షల ధరలపై నియంత్రణ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. నిరసనలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమర వెంకట్రావు, పిడుగురాళ్ల మండల పార్టీ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, పుల్లయ్య, పనిదం కోటేశ్వరరావు తోపాటు ఏఐఎస్ఎఫ్ పిడుగురాళ్ల కార్యదర్శి షేక్ నజీర్, కాసిమాల ఆదర్ష్, గణేష్, మోర్జంపాడు పార్టీ నాయకులు కందిమల్ల సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి అగ్రతాంబూలం: ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు మేజర్ న్యూస్: బీసీల అభివృద్ధి కోసం బడ్జెట్ చారిత్రాత్మకమైన నిధులను కేటాయిస్తూ, వారి ఆర్థిక, సామాజిక పురోభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గళ్యా మాధవి స్పష్టం చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ గౌరవ ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల పుస్తకం కాదు.. ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిరూపం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర భవిష్యత్తుకు ఒక అద్భుతమైన ‘బ్లూప్రింట్‘ లాగా ఈ బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. 3,32,205 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొచ్చే ఒక ‘విజన్ డాక్యుమెంట్‘. ఇంతటి భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి కి, ఆర్థిక మంత్రికి హృదయపూర్వక అభినందనలు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఎన్నడూ లేని విధంగా మూలధన వ్యయం కోసం ఏకంగా 52,915 కోట్ల రూపాయలు కేటాయించడం శుభపరిణామం. ఇది రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం. దానికి నిదర్శనమే వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయించిన 13,598 కోట్లు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ రంగానికి రికార్డు స్థాయిలో 91,527 కోట్లు కేటాయించాం. పేదరికం లేని సమాజ స్థాపనే మా లక్ష్యం. గత ప్రభుత్వ అవివేకం వల్ల, ‘మూడు ముక్కల ఆట‘ వల్ల అమరావతిని స్మశానవాటికలా మార్చేశారు. కానీ ఈరోజు అమరావతి వైపు ప్రపంచం మొత్తం చూస్తోంది. 2026-27 బడ్జెట్‌లో అమరావతి అభివృద్ధి కోసం 6,000 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరం.విశాఖపట్నం, తిరుపతితో పాటు అమరావతిని రాష్ట్రంలోని మూడవ ప్రధాన ఎకనామిక్ రీజియన్‌గా అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లానింగ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దక్షత ఈ బడ్జెట్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు. భవిష్యత్ తరాల కోసం అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ స్థాపన దిశగా రూ. 638 కోట్లు కేటాయించడం మామూలు విషయం కాదు. గత పాలకుల నిర్వాకంతో దెబ్బతిన్న రాజధానిని, నేడు ప్రపంచం గర్వించేలా టెక్నాలజీ హబ్‌గా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. అమరావతి వైపు యావత్ భారతం చూసేలా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగింది. గత ప్రభుత్వం 12.33 శాతం భారీ వడ్డీతో అప్పులు చేసి రాష్ట్రాన్ని ముంచేస్తే మా ప్రభుత్వం తన పరపతితో ఆ వడ్డీ రేటును లిలి9%లిలికి తగ్గించింది. అప్పులంటే గత పాలకులకు కేవలం ‘జేబులు నింపుకోవడం‘ మాత్రమే తెలుసు. కానీ, చంద్రబాబు నాయుడు తెచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర అభివృద్ధికి, నిర్మాణాత్మక పనులకు చిహ్నంగా మారుతోంది. “అప్పులు చేస్తున్నారని“ విమర్శించే గత పాలకులకు ఇది ఒక చెంపపెట్టు. మేము చేసే అప్పులు ప్రజల భవిష్యత్తు కోసం, రాష్ట్ర మౌలిక సదుపాయాల కోసం. అప్పు తెచ్చి అభివృద్ధి చేసి, ప్రజలకు ‘పంచభక్ష్య పరమాన్నాలు‘ వడ్డిస్తున్న చందంగా మా పాలన సాగుతోంది. ముఖ్యమంత్రి కల అయిన “హ్యాపీ - హెల్దీ - వెల్దీ ఆంధ్రప్రదేశ్“ లక్ష్యానికి ఈ బడ్జెట్ వెన్నెముకగా నిలిచింది. అన్ని శాఖలకు గత ఏడాది కంటే అధిక నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రం పట్ల మాకున్న అకుంఠిత దీక్ష నిరూపితమైంది. ఇది కేవలం సంఖ్యల పుస్తకం కాదు. సంకల్పంతో కూడిన ఒక ‘బాహుబలి బడ్జెట్‘. ఇంతటి అద్భుతమైన బడ్జెట్‌ను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి రాష్ట్ర ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించి, స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయిస్తున్న మా కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ఈ బడ్జెట్ నిలబెట్టుకుందని గల్లా మాధవి స్పష్టం చేశారు.

# తిరునాళ్లకు ముస్తాబైన కోటప్పకొండ

## – మహా శివరాత్రి వేళ కోటప్పకొండలో ఏర్పాట్లపై కలెక్టర్ కృతిక శుక్లా సమీక్ష





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్వయంగా పరిశీలించారు. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి అంశాన్ని సూక్ష్మం గా తనిఖీ చేశారు. టికెట్ కౌంటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయా, అదనపు కౌంటర్లు అవసరమా అనే విషయాన్ని సమీక్షించారు. రద్దీ నియంత్రణకు క్యూలైన్లు విస్తరించాలని అధికా రులకు ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాలను పరిశీలిస్తూ, వాహనాల రాకపోకలు ఎక్కడా ఆగిపోకుండా ట్రాఫిక్ ప్లాన్ కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. తాగునీటి సౌకర్యాలు, తాత్కాలిక ట్యాంకులు, మొబైల్ వాటర్ యూని ట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బస్సుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అదనపు సర్వీసులు నడపాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన రవాణా కల్పించాలని స్పష్టం చేశారు. భద్రతా పరంగా పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ మానిటరింగ్ వంటి ఏర్పాట్లను తనిఖీ చేశారు. అత్యవసర వైద్య శిబిరాలు, అంబులెన్స్ సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యమని అధికారులకు సూచించారు.



# ఘనంగా ఎమ్మెల్యే నసీర్ జన్మదిన వేడుకలు

## – భారీ కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజల సేవకే జీవితాన్ని పునరంకితం చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే నసీర్ పుట్టిన రోజు సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ లు, రక్తదాన శిబిరాలు, అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత గుంటూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, తూర్పు నియోజకవర్గ కార్యాలయం లో అగస్త్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గాలి సతీష్ బాబు, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కొత్తపేట జలగం రామారావు పాఠశాలలో మిర్చి యార్డు చైర్మన్ కొనకళ్ల సత్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. రామిరెడ్డి తోటలో తెలుగుదేశం పార్టీ యూనిట్ అధ్యక్షుడు జానీ బాషా, పాత గుంటూరులో టీడీపీ మైనారిటీ నాయకుడు హుస్సేన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వినోభా నగర్ లో అన్నదాన, 46 కేజీల కేక్ కటింగ్ చేశారు. టీడీపీ వడ్డెర నాయకుడు దేవెళ్ల వెంకట్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని అనాథ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ నిబద్ధతకు నిలువెత్తు రూపంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ నిలిచారని చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులో నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలిపేందుకు అంకురిత దీక్షతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రజల కష్టాల్లో తోడుగా నీడగా నేనున్నానంటూ భరోసా కల్పించే నాయకుడు ఎమ్మెల్యే నసీర్ అని కొనియాడారు. అలాంటి నాయకుని పుట్టిన రోజు తమకు పండుగ రోజని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధోదయం తీసుకొచ్చిన ఎమ్మెల్యే నసీర్ వెంటే ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు.




# 22న జిల్లాకు కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి





- నారా కోడూరులో ప్రారంభించనున్న సమృద్ధి కేంద్రం
- పోస్టల్ ఉద్యోగుల ప్రోత్సాహక కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి
- కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ నెల 22న జిల్లాకు రానున్నారని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ తెలిపారు. గుంటూరు జిల్లా చెబ్రోలు మండలంలోని నారా కొడూరులో పైలట్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన సమృద్ధ్ గ్రామ్ ఫిజిటల్ సర్వీసెస్ సెంటర్ (సమృద్ధి కేంద్రం) ను ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మూడు ప్రాజెక్టుల్లో ఇది ఒకటి కాగా, మిగిలినవి మధ్యప్రదేశ్‌లోని ఆరి, ఉత్రీ గ్రామాల్లో మరియు ఉత్తరప్రదేశ్‌లోని చౌరవాలాలో మంజూరయ్యాయన్నారు. భారత్‌నెట్ మౌలిక సదుపాయాలను వినియోగిస్తూ గ్రామీణ భారతాన్ని భౌతిక మరియు డిజిటల్ సేవల సమన్వయంతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఈ సమృద్ధ్ గ్రామ్ ఫిజిటల్ సర్వీసెస్ పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు తెలిపారు. భారత్‌నెట్ కనెక్టివిటీ ద్వారా అవసరమైన సేవలను సులభంగా, స్థిరంగా అందించడంతో గ్రామీణ ప్రజలు డిజిటల్ పరివర్తన ప్రయోజనాలను పొందేలా చేయడం ప్రాజెక్టు ఉద్దేశ్యం అన్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, ఈ-కామర్స్ వంటి పౌర సేవలను ఒకే కేంద్రంలో అందించడం జరుగుతుందని తెలిపారు.

# రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలి : సిపియం

**గుంటూరు మేజర్ న్యూస్:** రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించి కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించాలని సిపియం రాష్ట్ర క్యాడర్పి వి.శ్రీనివాసరావు కోరారు. బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో పియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షతన శనివారం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన నేపథ్యంలో ఢిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తామని, అందుకు తగిని నిధులు కేటాయిస్తామని వాగ్దానం చేసి, కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని, నేటికి రాజధానికి చట్టబద్ధత కల్పించకపోవడం అన్యాయమన్నారు. ఎన్.డి.ఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప రాష్ట్ర అభివృద్ధికి, రాజధాని అభివృద్ధికి అరకొర నిధులే రాబట్టారన్నారు. అమరావతి రాజధానిని కార్పొరేట్ రాజధానిగా కాకుండా ప్రజారాజధానిగా అభివృద్ధి చేయాలన్నారు. మొదటి విడత రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల ఆకాంక్షలను నెరవేర్చాలని, రైతులందరికి రిటర్నబుల్ ప్లాట్స్ ఇచ్చి వాటిని అభివృద్ధి చేయాలని, ఈ అభివృద్ధి జరగకుండా రెండవ విడత భూ సమీకరణ ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాపితంగా పారిశ్రామిక అభివృద్ధి పేరుతో లక్షలాది ఎకరాల సాగుభూములను సేకరించి పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తుందన్నారు. ఈచర్యలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గం దీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్పోరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో వెసులుబాటుగా వున్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి రాష్ట్రాలపై భారాలు మోపి చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ రాజధాని అభివృద్ధికి, రైల్వేలైన్ల నిర్మాణానికి ఔటర్ రింగ్ రోడ్డుకు అవసరానికి మించి భూములు సేకరించడం తగదన్నారు. రైతాంగం కోరుతున్న విధంగా మార్కెట్ రేటును పరిగణలోకి తీసుకుని భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని సమావేశం తీర్మానించిందన్నారు. జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని, వక్ఫ్ భూములను కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలను ఆపాలని కోరారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు, నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని



సమావేశం తీర్మానించింద న్నారు. కౌలు రైతులకు యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరుకు ప్రణాళిక రూపొందించాలని సమావేశం తీర్మానించిందన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎమ్.రవి, బూరుగు వెంకటేశ్వర్లు, ఎన్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు డి.శ్రీనివాసకుమారి, ఎల్.అరుణ, ఎస్.చెంగయ్య, యు.దుర్గారావు, ఎమ్.ఎ. చిష్టీ, కె.అజయ్‌కుమార్, డి.లక్ష్మీనారాయణ, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు క్షేత్రం

# శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి క్షేత్రం

- శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం
- నీటి బుగ్గ నుండి ఎంత నీరు తీసినసూ తరగక అంతే నీటితో బుగ్గ నిండి ఉండటం విశేషం





**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఉన్నది. మొర్జంపాడు గ్రామ సమీపానగల శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మహేశ్వర స్వామి వారి దేవస్థానం కాకతీయ కాలంలో నిర్మాణం జరిగినట్లుగా శిలాశాసనం ద్వారా తెలియుచున్నది. ఈ క్షేత్రంలో నైరుతి భాగం, తూర్పు ఈశాన్య భాగంలో రెండు కోనేరులు కలవు. అందువలన ఈ ప్రాంతం దేవతా సంచార నిలయంగా కూడా ప్రసిద్ధి చెందినది. సు విశాలమైన అంతరాలయం ముందు భాగమున 16 స్తంభములతో ముఖ మండపం విరజిల్లుతున్నది. గర్భాలయంలో శివలింగమును ప్రక్కన నీటి బుగ్గ కలదు. ఈ నీటి బుగ్గ నుండి ఎంత నీరు తీసినసూ తరగక అంతే నీటితో బుగ్గ నిండి ఉండటం విశేషం. ఈ గంగాజలం తోనే స్వామివారికి అభిషేకములు జరుపబడును. సూర్యరశ్మి సోకక పోయినను నీరు చెడి పోక స్వచ్ఛంగా ఉండటం క్షేత్ర మహిమకు తార్కాణం. గర్భాలయం వెనుక భాగనగల నాగబంధం మహిమ వలన ఈ క్షేత్రమును నాగదేవతలు అదృశ్య రూపంలో వచ్చి స్వామివారిని సేవించుకుంటారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. దీనికి నిదర్శనంగా ఈ ఆలయమునకు వంశపారంపర్య ధర్మకర్తలగా సేవలందిస్తున్న మండాది వంశిస్తుల్లో ఒకరైన శ్రీ జగన్నాథశాస్త్రి, మరి కొంతమంది వేద పండితులు కలిసి ఒకనాడు స్వామివారికి మహన్యాసము పట్టిస్తున్న సమయంలో ఒక దేవతా సర్పం వచ్చి స్వామివారిని నాగ భరణం వలె చుట్టుకొని అర్చనానంతరం అంతర్ధానమైనట్లు వారి అనుభవాన్ని తెలిపారు. ఈ ప్రాంగణంలోనే శ్రీశైలం మాదిరిగా వృ ద్ధ మల్లేశ్వర స్వామి ఆలయం,వాయువ్య భాగాన ఎత్తయిన ప్రదేశంలో భ్రమరాంబ అమ్మవారు కొలువై ఉండుట మరో విశేషం. శివకేశవుల ఒకే చోట కొలువైనట్లుగా రామాలయం, క్షేత్ర పాలకునిగా ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వారి ఆలయం,మృత్యుంజయ సహిత నవగ్రహ మండపం,యాగశాల వంటి ఉప ఆలయంతో ఈ క్షేత్రం భాషిల్లు తున్నది. ఈ ఆలయంనకు 18వ శతబ్దంలో మహా శివ భక్తి పారాయణంలు, శివానుగ్రహం గ్రహీతలు, అమరావతి లో సాంస్థన దీసుడు అయిన కీర్తి// శేషులు మహారాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కామేపల్లి గ్రామ పర్యటనకు వచ్చిన సమయం లో,ఆయన శివారాధన చేయకుండా ఆహారం తీసుకోకూడని నియమం కలవారు ఊరి పొలిమేర అడవిలో ఉన్న ఈ క్షేత్రం ను దర్శించుకొని అభిషేకాదులు నిర్విన్చుకున్నారు. దేవాలయ ధర్మకర్త మండాది సీతారామయ్య ద్వారా దేవాలయ విశీ ష్టత గురించి తెలుసుకొని ఆలయ అభివృద్ది కి మాన్యం భ హు కరించినట్లుగా చరిత్ర ద్వారా తెలుస్తోంది. భక్తులు అతి ప్రాచీన మైన ఈ దేవాలయం ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు వేలాది మంది వస్తారు.

### ఇంటికంటే గుడి ఫలితం ఎక్కువ

ఏ దేవత అనుస్థానం ఇంటికంటే గుడి ఫలితం ఎక్కువ. గుడి కంటే నది తీరం ఫలితం ఎక్కువ. నది తీరం కన్నా పర్వత శిఖరం మిక్కిలి ఫలితం. పర్వత శిఖరం కంటే కూడా ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న స్వయంభు క్షేత్రమైన ఈ శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి క్షేత్రం అనుస్థాన సాఫల్యతకు విశేషమైనది. ఉత్తర వాహినిగా ప్రవహించుతున్నటువంటి కృష్ణా నదిలో మహావృక్షులు స్థానమాచరించి ఈ దేవాలయంలో తపస్సు చేసుకునే వారిని ప్రతీతి. అందువల్ల ఈ ఆలయం ఋషి ప్రతిష్టగా ప్రసిద్ధి చెందింది.



## అమరేశ్వరుడి కల్యాణానికి

# ముత్యాల తలంబ్రాలు

**అమరావతి మేజర్ న్యూస్ :** శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం కోసం పారేపల్లి రాధాకృష్ణ,పుష్పలత దంపతులు ముత్యాల తలంబ్రాలను విరాళంగా అందజేశారు.శనివారం వీటిని ఆలయ సహాయ కమిషనర్ రేఖకు సమర్పించారు.మహాశివరాత్రి వేళ స్వామివారి సేవలో పాల్గొనడం అదృష్టమని,మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని దంపతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే కోటప్పకొండ ఓటీటీ సినిమా ప్రసారం

**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత శైవక్షేత్ర మైన త్రికూటాద్రి స్థలపురాణంపై తెనాలికి చెందిన వర్ధమాన దర్శకులు నరేష్ దోనే, మణివరన్ ల సంయుక్త దర్శకత్వంలో రూపొందించిన కోటప్పకొండ ఓటీటి చిత్రం మహాశివరాత్రి జాగారం సందర్భంగా ఆదివారం రాత్రి ప్రసారం అవుతుంది. నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సమర్పణలో చిత్రీకరించిన కోటప్పకొండ చిత్రాన్ని కోటప్పకొండపై ఏర్పాటుచేసిన ప్రత్యేక ఎల్ఇడి తెరల పై భక్తజనకోటి కోసం ప్రసారం చేస్తున్నట్లుగా వర్ధమాన దర్శకుడు నరేష్ దోనే తెనాలిలో శనివారం తెలిపారు. తెనాలి, నర్సరావుపేటలోని లోకల్ ఛానల్స్ లో కూడా ఆదివారం రాత్రి ప్రసారం అవుతుందని ఆయన వివరించారు. కోటప్పకొండ స్థల పురాణం ఆధారంగా కోటప్పకొండ ఓటీటి చిత్రానికి రూపకల్పన చేశామన్నారు. దక్ష యజ్ఞం అనంతరం పరమశివుడు దక్షణామూర్తి అవతారంలో త్రికూటాద్రిపై సాక్షాత్కరించడం నుండి కోటిన్నొక్క ప్రభలు వచ్చాక తిరిగి ప్రతిక్షమావుతానని పరమశివుడు సాలంకయ్యతో చెప్పేవరకు అవసరమైన సన్నివేశాలను కోటప్పకొండపైనే చిత్రీకరించామని నరేష్ దోనే తెలిపారు. పరమశివుడుగా సీనియర్ సినీ నటుడు నరసింహరాజు, ఆనందవల్లిగా సినీ నటి మౌనికారెడ్డి, బస్టాఫ్ కోటేశ్వరావ్, సాలంకయ్యగా ఎర్రబాబు, స్వామి, సుజాత ప్రధాన పాత్రల్లో నటించగా కెమేర మైనేని హరి శ్రీనివాస్, ఎడిటింగ్ కుమార్ నాయక్,కాస్ట్యూమ్స్ పట్నాల పార్వతి, సాంకేతిక సహకారాన్ని అందించారని అయాన తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన

# ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంబూరు దశావతార ఆలయం దగ్గరలో నిర్వహించే శివోహం కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం పాల్గొంటున్న దృష్ట్యా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. దాదాపు 8 వేల మంది శివోహం కార్యక్రమంలో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. దీనిపై స్పందిస్తూ పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ.టి.వి.రవి కుమార్, డి.ఎస్పీ మురళి కృష్ణ, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దుర్భాషలాడిన

# వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

**పొన్నూరు మేజర్ న్యూస్ :** జరిగిన సంఘటన గురించి కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులను దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలంటూ పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో పొన్నూరు వర్కింగ్ జర్నలిస్ట్ (APUWJ అనుబంధ సంస్థ) సంఘు నాయకులు ఫిర్యాదు చేశారు పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో గల రుద్రశ్రీ లాడ్జిలో శుక్రవారం రాత్రి వ్యక్తి మృతి చెందాడు అన్న సమాచారం తెలుసుకొని కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధులను అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి ప్రయత్నించిన లాడ్జి ఓనర్ బండి నాగరాజు పై చర్యలు తీసుకోవాలంటూ పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో జర్నలిస్ట్ సంఘు నాయకులు ఫిర్యాదు చేశారు.

# బడ్జెట్‌లో సినిమా అదృష్టం..!

- మా మొర దేవుడు పట్టించుకోలేదు
- మా- ఎపి దిలీప్ రాజా



**తెనాలి, మేజర్ న్యూస్:** రాష్ట్ర బడ్జెట్‌లో సినీపరిశ్రమ అభివృద్ధిపై దేవుడికి మొరపెట్టుకుంటాం..పట్టించుకోపోతే ఏశీ చేస్తాం అశీటు పరోక్షంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి వ్యాఖ్యనించారు మా-ఎపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో రూ. 3.22 లక్షల కోట్లతో పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రాలో సినిమా పరిశ్రమ అభివృద్ధి అదృశ్యశీ కావడం మా దురదృష్టం అన్నారు. స్థానిక మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యంలో కూడా సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకురానున్న విధి విధానాలను ప్రకటించలేన్నారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయశీగా ప్రకటించుకున్న ప్రభుత్వానికి సినీపరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదా అని దిలీప్ రాజా ప్రశ్నించారు. వ్యవసాయానికి పెద్ద పీట వేసిన బడ్జెట్లో ప్రజలందరికి వినోదాన్ని అందించే సినిమా నిర్లక్ష్యశీకు గురికావడమంటే దేవుడు మా మొర ఆలకించలేదని భావిస్తున్నామని ఆయన వాపోయారు. ప్రభుత్వ అధినేత చంద్రబాబునే దేవుడుగా భావించి సినీపరిశ్రమను రాష్ట్రంలో అభివృద్ధి చేయమని మీడియా ద్వార ఎన్నో పర్యాయాలు మొరపెట్టుకున్నట్లు దిలీప్ రాజా పేర్కొన్నారు. వ్యవసాయానికి 48 వేల కోట్లు, బీసీ సంక్షేమానికి 47 వేల 456 కోట్లు, యస్సీ లకు 20 వేల 281 కోట్లు, మైనారిటీలకు5 వేల 434 కోట్లు, యస్టీలకు 8 వేల 159 కోట్లు కేటాయించి రాష్ట్రంలో సినీపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రస్తావించక పోవడం చూస్తుంటే ప్రభుత్వానికి సినిమా పరిశ్రమ పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టశీ అవుతుందన్నారు. సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్ దోనె, నటుడు వంశీ, పినపాటి సురేష్ బాబు పాల్గొన్నారు.

## తాగు నీటిని పంపిణీ చేసే పరికరము అందజేత




**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల దోస్త్ సహకారంతో 108 సిబ్బందికి వేసవి దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు రిఫ్రిజిరేటెడ్ తాగునీటిని పంపిణీ చేసే పరికరమును. 108 జిల్లాల మేనేజర్ పొ నకాల బాలకృష్ణకు అందజేశారు . రానున్న వేసవి దృష్ట్యా దప్పికను తీర్చేందుకు దోస్త్ ఆధ్వర్యంలో.108 సిబ్బందికి పరికరమును. అందజేసిన . కార్యక్రమంలో గూడూరు వెంకటరావు, గద్దె వాసు, 108 గుంటూరు, బాపట్ల జిల్లాల మేనేజర్ పి. బాలకృష్ణ, పైలెట్లు ప్రసాద్ రాజు, శ్రీనివాసరావు ,హరిబాబు ఈఎంటి విజయబాబు, ఆనందబాబు, నక్క చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాల ఐక్యత వర్ధిల్లాలి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల సిపిఐ రథసారథులు కూనం నేని, గుజ్జలకు విప్లవ శుభాకాంక్షలను సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు తెలిపారు. సిపిఐ రథసారదులు ఆధ్వర్యంలోఎర్రజెండాల ఐక్యత వర్ధిల్లాలని భాస్కరరావు కోరారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత విద్యార్థులకు అవసరం డాక్టర్ ఇందిర




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల ప్రభుత్వ బాలుర బాలికల వసతి గృహాలను పిహెచ్సి వైద్యాధికారి సి ఇందిర సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వసతి గృహంలో గల 70 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలో నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశు భ్రత పోషకాహార ప్రాధాన్య గురించి వివరించారు. వ్యాధులకు మందులు పంపిణీ చేశారు .కార్యక్రమంలో.వసతి గృహ సంక్షేమ అధికారి పూర్ణ ప్రసాద్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వి బుజ్జి ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.



## గురజాలలోని రంగా సెంటర్ నందు అన్న ప్రసాద వితరణ

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల లోని రంగా సెంటర్ నందు వేంచేసి ఉన్న శ్రీ అంకాలమ్మ తల్లి కలశ ప్రతిష్ట తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ చైర్మన్ శ్రీ పులుకూరి కాంతారావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జమ్మి గుంపులలక్ష్మీనారాయణ శివనాగు డి సి కమిటీ చైర్మన్ చావా రామారావు మద్దినేని లక్ష్మీనారాయణ నేలవెల్లి బో ల్లయ్య నవులూరి శ్రీరామ్ మూర్తి ఏచూరి సతీష్ శరమాల హనుమంతరావు అడపా శ్రీనివాసరావు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.





# శాలివాహన పేద విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత

## వ్యవస్థాపక అధ్యక్షులు బిక్షాపతి






**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ప్రతిభావంతులైన శాలివాహన పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రోత్సాహక స్కాలర్షిప్ లు అందిస్తున్నట్లు శాలివాహన సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బిక్షాపతి తెలిపారు. ఈ మేరకు స్థానిక శారద కాలనీలోని కార్యాలయంలో శనివారం ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 మంది పేద విద్యార్థులు ఒకొక్కరికి రూ.3 వేలు నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యను అందించడమే శాలివాహన సేవా ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్క శాలివాహన పేద విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్ అందించడమే కాకుండా కెరీర్ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్య ద్వారానే ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. పేదరికం చదువుకు అడ్డు కాకూడదని విద్యలో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. కార్యదర్శి పి ప్రసాద్ రావు మాట్లాడుతూ బీసీలలో శాలివాహనులు ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు. ప్రతి ఒక్క శాలివాహన విద్యార్థిని, విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అధిగమించేందుకు శాలివాహన ట్రస్ట్ ద్వారా స్కాలర్షిప్ అందజేయడం శుభపరిణామమన్నారు. దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే భవిష్యత్తులో శాలివాహన పేద విద్యార్థులకు చదువుకు ఆర్థిక ఇబ్బందులు అధిగమించి అభివృద్ధి దిశగా వెళ్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కే కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు కే శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, ఎస్ త్రినేత్రం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలకు ప్రతీక దామోదరం సంజీవయ్య



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దామోదరం సంజీవయ్య కృషి, పట్టుదలకు ప్రతీక అని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్, సంజీవయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన మహానేత అని పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి, కృషి, పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి సామాజిక న్యాయం కోసం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించారని అన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో చురుకైన పాత్ర పోషించి, దేశ స్వేచ్ఛ కోసం జరిగిన ఉద్యమాలలో పాల్గొని జాతీయ చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేశారని ప్రశంసించారు. ప్రజా సేవ లక్ష్యంగా జీవించారని అన్నారు. మంచి పనితనం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావంతో ఎల్లప్పుడూ కొనసాగారని తెలిపారు. ముఖ్య మంత్రిగా పేదల సంక్షేమం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, కార్మికుల సంక్షేమం, పరిపాలనలో పారదర్శకత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. దామోదరం సంజీవయ్య చేసిన సేవలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచాయని, ఆయన నుండి ప్రతీ ఒక్కరూ ముఖ్యంగా యువత ఎంతో స్పూర్తిని పొందాలని సూచించారు. సంజీవయ్య అడుగుజాడలు యువతకు మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూలలో కల్తీ విషయంలో వైసిపి అసత్య ప్రచారం ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## – టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని సిబిఐ తన నివేదికలో తెలిపినప్పటికీ వైసీపీ వితండ వాదం చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ విమర్శించారు. శనివారం మాట్లాడుతూ సి.బి.ఐ తన నివేదికలో పేర్కొన్న అంశాల లో కల్తీ జరిగింది అనేది స్పష్టం అవుతుంది .అయితే ఆ విషయాన్ని తప్పుదోవ పట్టించేందుకు వైసిపి నాయకులు కూడగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తిరుపతి లడ్డు విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్ళింది, తిరుమల తిరుపతి మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి అని అందరికీ తెలుసు .ఆయన కూడా కల్తీ జరిగిన విషయాన్ని ప్రెస్ మీట్ లో ఒప్పుకున్నారు. అయినప్పటికీ వైసీపీ మాజీ మంత్రులు ,ఎమ్మెల్యేలు నాయకులు కల్తీ అనేది ఎక్కడ జరిగింది అని వితండవాదం చేయటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది అన్నారు. వాస్తవానికి కోర్టుకు వెళ్ళింది వారే మరల నివేదికను గురించి తప్పుడు ప్రచారాలు చేస్తుంది కూడా వారేనని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని నిజాలు ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలుగు కత్తెరసురేష్ కుమార్ సూచించారు.




# శ్రీ వనదుర్గదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు









పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 3వ రోజు శనివారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గదేవిగా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సాయంత్రం గం.5.00 నుండి నిత్యాపాశన, గ్రామబలిహారణ, పంచహారతులు సాయంత్రం 6.00 లకు శ్రీ స్వామి వారిని ప్రత్యేకముగా పూలతో అలంకరించిన మయూర వాహనముపై గ్రామోత్సవమును మేళతాళములతో పెదకాకాని పుర వీధులలో అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. శనివారము సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా యస్. నాగమల్లేశ్వరి భాగవతారణి, వినుకొండ వారిచే హరికథ కాలక్షేపము, శ్రీ సత్యకృష్ణ కూచిపూడి కళా నిలయం, కూచిపూడి వారిచే కూచిపూడి నృత్యం, చింతా వెంకట దుర్గా ప్రసాద్, విజయవాడ వారిచే మోహినీ భస్మాసుర పూర్తి నాటకం మొదలైన సాంస్కృతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి. మహాశివరాత్రి పర్వదినమున తెల్లవారుజామున 3 గం. నుండి దర్శనమునకు అనుమతి దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశములు ప్రకారము మహాశివరాత్రి పర్వదినము ఆధివారం తెల్లవారుజామున 2-30 గంటలకు అర్చక స్వాములచే శ్రీ మూలవిరాట్ స్వామి వారి ప్రత్యేక అభిషేకము జరిపి అనంతరం గం.3.00 నుండి భక్తులకు దర్శనమునకు అనుమతించుట జరుగునని మరియు భక్తులకు మూలవిరాట్ స్వామి వారి అభిషేకములు పూర్తిగా నిలుపుదల చేసినట్లు, శ్రీ స్వామివారి మూలవిరాట్ దర్శనము, అభిషేక మండపము నందు నిర్వహించు రూ.100/-లు అభిషేకములు, రాహు-కేతు పూజలు మినహా అన్నీ అర్జిత సేవలు నిలుపుదల చేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారి దర్శనార్ధము విచ్చేయు వృద్దులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్తలము (యాగంటి అపార్ట్‌మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును దేవస్థానము వారు ఏర్పాటు చేసినట్లు మరియు చంటి పిల్లలకు తల్లి పాలు ఇచుటకు ఆలయ ప్రాకార మండపములో ప్రత్యేక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోధ్భవకాలమున స్వామి వారికి ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగనని మరియు 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరుగునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేయబడునని తెలిపినారు. బ్రహ్మోత్సవముల 4వ రోజు ఆధివారము మహాశివరాత్రి పర్వదినమున శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ దేవిగా అలంకారముగా దర్శనమిస్తారని, కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకొనవలసినదిగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, ధర్మకర్తలమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## నాయకురాలు నాగమ్మ శైవ క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు

దాచేపల్లి, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామం లో 11వ శతాబ్దంలో నాగులేరు తీరాన నాయకురాలు నాగమ్మ నిర్మించిన చెన్నమల్లిఖార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని ఈ పూజా కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని తీర్ధ ప్రసాదాలు, అన్నప్రసాదాలు తీసుకుని చెన్నమల్లిఖార్జున స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరుతున్నామని నాయకురాలు నాగమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ శనివారం తెలిపారు.




## విశిష్ట పురస్కార గ్రహీత " కంటూ "కి ఘన సత్కారం

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : ఫోటో పరివార్ ఇండియా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇటీవల విశిష్ట సేవ పురస్కారాన్ని అందుకున్న బీసీ సంఘం నియోజవర్గ అధ్యక్షుడు కంటూ వెంకటరామయ్యకి బీసీ సంఘాల ఆధ్వర్యంలో వెన్నదేవి లోని వారి నివాసంలో పూల మాల,శాలువాతో,ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ పట్ల నిరంతరం ఆసక్తితో విశిష్ట సేవలు అందించిన కంటూ వెంకటరామయ్య ఇటీవల ఫోటో పరివార్ ఇండియా హైదరాబాద్ వారిచే ఆల్బమ్ డిజైనింగ్ క్యాటగిరిలో అవార్డు అందుకోవడం జరిగింది.ఇటువంటి అవార్డులు పొందటం చాలా గొప్ప విషయమని అన్నారు.. భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ పురస్కార అవార్డులు పొంది భారతదేశ ఔనత్యాన్ని చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు చింకా అంకమ్మరావు, పిక్కిలి శివ ,గుంటూరు గోవిందు తేటనీల్ల అప్పయ్య, పిల్లికతుపుల నాగేశ్వరావు, గొట్టం వెంకటేష్, కుమ్మరి దస్తగిరి, వీరాటం సైదారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొనే తెనాలి రోడ్డు విస్తరణ

- ముస్లింల ఖబర్ స్థాన్ కు ఎటువంటి ఇబ్బంది లేదు
- నగర పాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా

మంగళగిరి, మేజర్ న్యూస్: భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రానున్న 35 -40 సంవత్సరాల వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యంగా ఉండేందుకు తెనాలి రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా తెలిపారు. శనివారం ఆయన నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకరులతో మాట్లాడారు. ఎంటిఎంసీ పరిధిలోని తెనాలి రోడ్డు విస్తరణ అంశం ఎన్నో సంవత్సరాల క్రితం ఉన్న ప్రతిపాదన అని ఈ నేపథ్యంలో గత నాలుగైదు నెలలుగా రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని చెప్పారు. నగరంలోని మిద్దె సెంటర్ నుంచి రాజీవ్ సెంటర్ వరకు 60 అడుగులు, గౌతమ బుద్ధ రోడ్డు నుంచి మిద్దె సెంటర్ వరకు 40 అడుగులు రోడ్డు ప్రస్తుతం ఉందని, అయితే యూనిఫామ్ గా 60 అడుగుల రోడ్డుగా విస్తరించడం జరుగుతుందన్నారు. ఇదే మార్గంలో ముస్లింల ఖబర్ స్థానం ఉందని, అయితే దీనిపై ముస్లిం సోదరులకు కొన్ని అపోహలు ఉన్నాయన్నారు. మత విశ్వాసాలను గౌరవించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు కబర్ స్థాన్ ఇబ్బంది లేకుండా రోడ్డు విస్తరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. కబర్ స్థాన్ వద్ద రోడ్డు మధ్యలో మాత్రమే పిల్లర్ వేయడం జరుగుతుందని, పంజాగుట్ట ఫ్లైఓవర్ తరహాలో తెనాలి రోడ్డును క్యాంటీ లివర్ (ఫ్లైఓవర్) రహదారిగా నిర్మించడం జరుగుతుందన్నారు. తద్వారా ముస్లింల సమాధులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. వాస్తవానికి తెనాలి రోడ్డు విస్తరణకు సాంకేతిక సమస్యలు ఉన్నా వాటిని అధిగమించి ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. తెనాలి రోడ్డు విస్తరణకు రూ. 16.9 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. తెనాలి రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించాల్సిన నిర్మాణాలకు గానూ రూ. 12.5 కోట్లను యజమానులకు నష్టపరిహారంగా అందజేయడం జరుగుతుందన్నారు. స్థలం కోల్పోతే 1:4 రేషియోలో టీ డిఆర్ బాండ్లు కేటాయిస్తామని, వాటిని గృహ యజమానులు నిరభ్యంతరంగా అమ్ముకునే అవకాశం కూడా కల్పిస్తామన్నారు.




## పొగడ వృక్ష వాహనంపై మల్లేశ్వరుని దర్శనం

మంగళగిరి, మేజర్ న్యూస్: నగరంలో వేంచేసిఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శనివారం రాత్రి మల్లేశ్వరుడు పొగడ వృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పురవీధుల్లో నిర్వహించిన ఊరేగింపులో భక్తులు ఆయా కూడళ్ళలో స్వామివారిని దర్శించుకుని టెంకాయలు, హారతులు సమర్పించారు. శ్రీ మల్లేశ్వర స్వామివారిని పొగడ వృక్ష వాహనంపై దర్శించిన వారికి మనసులో గల మాలిన్యాలు తొలగిపోయి పాంచ భౌతిక దేహాభిమానాన్ని త్యజింపజేసి ముక్తిని ప్రసాదించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలమని భక్తుల నమ్మకం. పొగడ వృక్ష వాహన ఉత్సవానికి నగరానికి చెందిన పలువురు దాతలు కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి నామని గోపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు, తో పాటు పలువురు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.





## టీడీపీ మండల ఉపాధ్యక్షులుగా ముళ్ళపూడి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశంపార్టీ బలోపేతం కోసం పట్టుదలతో కృషి చేస్తానని ముళ్ళపూడి వెంకటేశ్వరావు తెలిపారు. తెలుగుదేశంపార్టీ తెనాలి మండల ఉపాధ్యక్షులుగా ఎరుకలపూడి గ్రామానికి చెందిన ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ను శనివారం తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్జి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నియమించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. పార్టీలో అందరినీ కలుపుకుపోయి అందరి మన్ననలు పొందుతానని నాపై నమ్మకంతో పదవిని ఇచ్చిన పెద్దలకు సర్వదా కృతజ్ఞుడనని తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న ప్రభలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** లింగంగుంట్ల గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. జీవ సమాధి సమీపంలో ఉదయం నుంచి పొంగళ్ళు ఏర్పాటు చేశారు. గ్రామం మొత్తం తిరుణాల మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక నైవేద్యం అందించారు. విద్యుత్ దీపాలతో ప్రభలు విరాజిల్లుతున్నాయి. తిలకించేందుకు మండలం నలుమూలల నుంచి ప్రజలు తండోపతండాలుగా బయలుదేరారు.

## శివాలయానికి సిమెంట్ బల్లలు బహూకరణ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని గ్రామ వాస్తవ్యులు శ్రీ మల్లేశ్వరస్వామి సేవా సమితి అధ్యక్షులు బోయపాటి వెంకట రమణ దంపతులు భక్తుల సౌకర్యార్థం రూ. 63,000/లు విలువ చేయు10 సిమెంట్ బెంచ్‌లను శనివారము ఉదయం ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పాలకమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు ద్వారా దేవస్థానమునకు అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. ఈ కార్యక్రమములలో శ్రీ మల్లేశ్వరస్వామి సేవా సమితి సంయుక్త కార్యదర్శి కంభంపాటి వెంకయ్య, కోశాధికారి పత్తిపాటి వెంగయ్య, కార్యనిర్వహక సభ్యులు రేఖా ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. కంభంపాటి వెంకయ్య ప్రస్తుత ధర్మకర్తలమండలి సభ్యునిగా ఉన్నారు.

## నరసరావుపేటలో భారీ ఉచిత కంటి శిబిరం

### – శస్త్రచికిత్సలు, కళ్లజోళ్ల అందజేసిన కోడెల శివరామ్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ మరియు శంకర నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని కోడెల శివరామ్ ప్రారంభిం చారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. నిపుణులైన వైద్యులు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేశారు. ఆపరేషన్ పూర్తి చేసుకున్న లబ్ధిదారు లకు కళ్లజోళు అందజే శారు. ఈ సందర్భంగా కోడెల శివరామ్ మాట్లాడుతూ కంటి సమస్య లను నిర్లక్ష్యం చేయడం వల్ల పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి ఉచిత శిబిరాలు వారికి ఎంతో ఉపశమనం కలిగిస్తా యని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. స్థానిక ప్రజలు, ట్రస్టు సభ్యులు, సేవా కార్యక ర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెట్టినాడ్ సిమెంట్స్‌లో ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

**–మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఫ్యాక్టరీ గేటు వద్ద ధర్నా**
**–మృతుడి భార్య ,పిల్లలతో గేటు వద్ద బైఠాయింపు**



గేటు వద్ద ధర్నా నిర్వహిస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు

దాచేపల్లి మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పరిధిలోని చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ లో ప్రమాదవశాత్తు కార్మికుడు దేరంగుల రమేష్ (28) మృతి చెందిన సంఘటన శుక్రవారం జరగగా, కనీసం మృతుడి కుటుంబానికి సమాచారం ఇవ్వకుండా తప్పించుకోవాలని చూసిన చెట్టినాడ్ సిమెంట్స్ యాజమాన్యం వైఖరికి వ్యతిరేకంగా శనివారం మృతుడి భార్య, కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్ద బైఠాయించి ధర్నా కు దిగారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ఫ్యాక్టరీ లోకి రాకపోకలను అడ్డుకున్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి మృతుడు రమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన కు దిగారు. పూర్తి వివరాల్లోకి వెళితే దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం కు చెందిన దేరంగుల రమేష్ కాంట్రాక్ట్ కార్మికుడిగా దాచేపల్లి మండల పరిధిలోని పెదగార్లపాడు వద్ద గల చెట్టినాడ్ సిమెంట్స్ లో విధులకు వెళ్ళాడు. మధ్యాహ్నం అనంతరం కిలాన్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా ప్రెజర్ బ్లో అవటం తో ఆ అదటుకు ఎత్తు నుండి క్రింద పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో అక్కడ పనిచేసే తోటి కార్మికులు చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో పిడుగురాళ్ల లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ లాభం లేదని చెప్పడం తో నర్సారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరీక్షించి చనిపోయాడని చెప్పడం తో కనీసం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని మార్చురీ లో ఉంచి అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం తో మృతుడు రమేష్ తండ్రి, ఇతర కుటుంబ సభ్యులు హుటాహుటిన నర్సారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా, మార్చురీ లో కుమారుడి మృతదేహాన్ని చూసి భోరున విలపించారు. వెంటనే బంధువులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సమాచారం ఇచ్చారు. దీంతో శనివారం ఉదయం దాచేపల్లి నుండి బంధువులు, నాయకులు నర్సారావుపేట కు తరలి వెళ్ళి అక్కడి వైద్యులతో మాట్లాడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహింప జేశారు. అప్పటికీ కూడా ఫ్యాక్టరీ యాజమాన్యం తరుపున ఏవరూ స్పందించకపోవడం తో మృతదేహాన్ని తీసుకుని సరాసరి ఫ్యాక్టరీ వద్ద కు చేరుకొని మెయిన్ గేటు మూసివేసి ధర్నా నిర్వహించి ఫ్యాక్టరీ లోకి రాకపోకలను అడ్డుకొని మృతుడు రమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అంతటితో ఆగకుండా మృతదేహం ఉన్న వాహనాన్ని తీసుకుని ఫ్యాక్టరీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వద్దకు వెళ్లి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరి విడాలని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. దీంతో ఫ్యాక్టరీ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ హెడ్ స్పందించి బాధితులతో మాట్లాడేందుకు రాగా, ఆయన పై మృతుడు రమేష్ కుటుంబ సభ్యులు దాడి కి ప్రయత్నించడం తో నాయకులు నచ్చజెప్పి చర్చలు జరిపేందుకు వారిని ఒప్పించి చర్చలకు ఉపక్రమించారు. ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మృతుడి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నాయకులు, మృతుడి బంధువులు యాజమాన్యం కు స్పష్టం చేశారు. అనంతరం చర్చలకు ఉపక్రమించారు. మృతిచెందిన రమేష్ కి భార్య, రెండున్నర ఏళ్లు, నెల రోజుల వయసు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహం వద్ద మృతుడు రమేష్ భార్య, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు ఆక్కడ ఉన్న అందర్నీ కంటతడి పెట్టించింది. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరు పార్టీల రాజకీయ నాయకులు భారీగా తరలి రావడంతో ఒక దశ లో యాజమాన్య ప్రతినిధులు ఫ్యాక్టరీ నుండి బయటకు రావడానికి భయపడ్డారు. ధర్నా కార్యక్రమం లో పిడుగురాళ్ల, దాచేపల్లి లకు చెందిన తెలుగు దేశం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మృతుడు రమేష్ ఫైల్ ఫోటో




మీడియా తో మాట్లాడుతున్న మృతుడి తండ్రి

# ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి



**మాచర్ల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి కార్యక్రమాన్ని మాచర్ల పట్టణంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బీసీ నవ చైతన్య వేదిక సంఘ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. మొదటిగా దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చిరస్మరణీయుడని ఆయన అందించిన సేవలు మరువలేనివని, రాష్ట్రంలో కేంద్రంలో అనేకమైన మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానుభావుడు దామోదర సంజీవయ్య అని ఆయన అన్నారు. దళిత బహుజన బీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో 14 ఫిబ్రవరి1921న ఒక దళిత కుటుంబంలో జన్మించి ఉన్నత స్థాయికి ఎదిగి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించినటువంటి మహోన్నత వ్యక్తి దామోదర సంజీవయ్య అని అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన అందించిన సేవలను కొనియాడారు. న్యాయవాది జీజేరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య కష్టపడి చదువుకొని రాజకీయంగా అనేకమైన పదవులు పట్టడం జరిగిందని యువత సంజీవయ్యను స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. బిసి నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ పేదవాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టడం దామోదర సంజీవయ్య ఒక నిదర్శనమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద కులాలంతా కలిసి ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకుడు పరిమళ్ళ రాజారావు పాల్గొన్నారు.

## మరోసారి నిరుద్యోగులను నిరుత్సాహపరిచిన బడ్జెట్
## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.వలి

**గుంటూరు మేజర్ న్యూస్:** అధికారమే పరమావధిగా నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అనేక సభలలో నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం నిరుద్యోగం మోసం చేయడమే అని శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి ఆందోళన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా నిరుద్యోగులు ఎదురు చూపులు చూస్తున్నారని ,రాష్ట్రం లో నిరుద్యోగుల తల్లి తండ్రులు వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్ లకు కట్టలేక, ఉద్యోగాలు రాక నిరుద్యోగులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని అన్నారు మంత్రి నారా లోకేష్ ,కూటమి ప్రభుత్వం మాత్రం తమ అనసూయులకు, తమ రాజకీయ నిరుద్యోగులకు వివిధ కార్పొరేషన్ , చైర్మన్, డైరెక్టర్ పదవులు ఇచ్చుకున్నారనివిమర్శించారు.



# కృత్రిమ మేథ వినియోగంలో సవాళ్లు ఉన్నాయి

- యువతలో పరిశోధనా సామర్థ్యం పెరగాలి
  ఎస్ఆర్ఎం స్నాతకోత్సవంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్
- డీ ఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం







**మంగళగిరి,మేజర్ న్యూస్:** బలహీనతలను తగ్గించుకుని యువత బలాలపై దృష్టి సారిస్తే అన్నింటా విజయం సొంతమవుతుందని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి ఆర్జున్ రామ్ మేగ్వాల్ పేర్కొన్నారు. నూతన సాంకేతికతలను ఆవిష్కరించే పరిశోధనల వైపు పరుగులు తీయాలని మంత్రి సూచించారు. శనివారం సాయంత్రం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిను మేథ వినయోగంలో సవాళు ఉన్నప్పటికీ ఆ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసి సమాజానికి ఉపయుక్తంగా మలుచుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రస్తుతం మనం నాలుగో తరం పారిశ్రామిక విధానంలో ఉన్నామనీ, ప్రధాని మోదీ ఆశించిన ఆత్మనిర్బర్ భారత్ సాధన కోసం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ వ్యవస్థలోనూ కృత్రిమ మేథ వాడకంపై పరిశీలన జరుగుతుందని మంత్రి అర్జున్ రామ్ పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డీఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్ మాట్లాడుతూ... భారత్లో శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయం వెనుక సాంకేతికత వినియోగం ఎంతో ఉందన్నారు. దేశ రక్షణలో భాగంగా డీఆర్డివో నూతన పరిశోధనలకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఫ్యాకల్టీతో జరిగిన సమావేశం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. యూనివర్సిటీ ప్రధానం చేసిన గౌరవ డాక్టరేట్ ను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. యూనివర్సిటీ వ్యవస్థాపక కులపతి డాక్టర్ టీఆర్ పారి వేందర్ మాట్లాడుతూ, కేవలం ఎనిమిదేళ్ల కాలంలోనే యూనివర్సిటీ మల్టీ డిసిప్లేన్ యూనివర్సిటీ గా గుర్తింపు తెచ్చుకోవడం హర్షణీయమన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామన్నారు. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్ మాట్లాడుతూ... భారత రక్షణ రంగంలో కీలకమైన వ్యక్తిగా గుర్తింపు పొంది ఎన్నో సేవలందించిన డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ కామత్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. త్వరలో యూనివర్సిటీలో డిఫెన్స్ ఇంజనీరింగ్ను ప్రారంభిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ యూనివర్సిటీ సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ఏడుగురు రీసెర్చ్ స్కాలర్లకు పిహెచ్డ్ డిగ్రీలు ప్రధానం చేశారు. ఆనంతరం డాక్టర్ కామత్ కు యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ టీఆర్ పారివేందర్, కేంద్ర మంత్రి ఆర్జున్ రామ్ కలిసి గౌరవ డాక్టరేట్ను ప్రధానం చేశారు. అనంతరం డాక్టర్ కామత్ ను సత్కా రించి జ్ఞాపికను అందజేశారు. కేంద్రమంత్రి అర్జున్ రామ్ ను కూడా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం ట్రస్టీ మెంబర్ మణిమంగై, రీసెర్చ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ షీలా సింగ్, డాక్టర్ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైతిక విలువలు ముఖ్యం -ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యుత్ తో పాటు నైతిక విలువలు కూడా ముఖ్యమని సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో ఉన్న పీస్ ఎన్ఆర్ ఒలింపియాడ్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హాజరై విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే కాకుండా, మంచి వ్యక్తిత్వ వికాసానికి పునాది కావాలి. చిన్నారులు క్రమశిక్షణ, శ్రమ, సమయపాలన అలవాటు చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి” అని సూచించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించిన ఎమ్మెల్యే గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించడంలో ఈ పాఠశాల ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కారంకి లక్ష్మీనారాయణ తో పాటు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మండలంలోని కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెదకాకాని మండల పరిషత్ అధ్యక్షులు (వీ్రా.) మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# ఘనంగా దామోదరం సంజీవయ్య 105వ జయంతి జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారతదేశం ప్రజాస్వామ్య చరిత్రలో అజరామర మైన స్థానాన్ని సంపాదించిన మహనీయుడు, సమానత్వ స్ఫూర్తికి ప్రతీక, ప్రజాసేవకు మారు పేరైన దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఫిబ్రవరి 14న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు దామోదరం సంజీవయ్య చిత్ర పటానికి పూల మాల వేసి పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి తన ప్రతిభా సామ ర్థ్యాలతో ఉన్నత స్థానాలకు ఎదిగిన దామోదరం సంజీవయ్య, ప్రజాసేవకుడిగా అందరికీ ఆద ర్శంగా నిలిచారన్నా రు. ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అడ్డంకులు ఆయనను వెనక్కి నెట్టలేకపోయాయని చదువు పట్ల ఆసక్తి సామాజిక చైతన్యం పట్ల నిబద్ధత ఆయనలో చిన్న వయసులోనే పెంపొందాయన్నారు. విద్యాభ్యా సంలో ప్రతిభ కనబరచి ఉన్నత విద్యను అభ్యసించి, విద్యే మార్పుకు మార్గమని నమ్మిన ఆయన యువ తకు చదువు ద్వారా ఎదగాలని ఎల్లప్పుడూ ప్రేర ణనిచ్చేవారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా బాధ్య తలు నిర్వహించిన తొలి దళిత నాయకుడిగా ఆయన చరిత్ర సృష్టించారని నిష్క ళంకత, నిజాయితీ, వినయం ఇవే ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే లక్షణాలనిఅధికారం ఆయనను మార్చలేకపోయింది. ఆయన అధికారం ద్వారా సమాజాన్ని మార్చాలనే సంకల్పంతో పనిచేశా రు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించడం ఆయన ప్రత్యేక తని, సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీ యమని ప్రజల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించడంలో ఆయన చూపిన నిబద్ధత, నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని జిల్లా ఎస్పీ తెలిపారు.



## దామోదరం సంజీవయ్య105 జయంతి వేడుకలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం లో ఆంధ్రప్రదేశ్ హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మెండెం లక్ష్మణ్ మాట్లాడుతూ... మాలదాసు,మాలదాసరిగా పిలువబడే తమని గౌరవించి హరిదాసుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని కోరారు. రాష్ట్రంలో కుల సంఘం బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. హరిదాసులకు కమ్యూనిటీ భవనాలు, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మధు, శివ, బాలకృష్ణ, గీత, కుమారి, శారద తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఆకట్టుకుంటున్న శివుని విగ్రహం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**మహాశివరాత్రి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని భారీ శివుని విగ్రహం భక్తులకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రంగురంగుల విద్యుత్ దీపాలు, రంగులతో విగ్రహాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. కోటప్పకొండకు వెళ్లే భక్తులంతా ముందుగా ఈ శివయ్య సన్నిధిలో కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు తీర్చుకుని తమ యాత్రను ప్రారంభించడం ఇక్కడ ఆచారంగా మారింది. భక్తుల రద్దీతో పట్టణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## నేడు బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం కు ఎమ్మెల్యే రాక



**మాచవరం, మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మహాశివరాత్రి సందర్భంగా మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేసి ఉన్న బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయమునకు ఆదివారం రానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉదయం 07:00 గంటకు మాచవరం మండలం, మోర్జంపాడు గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు అని ఆయన అన్నారు. మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన అన్నారు. ఎన్ ఎఫ్ ఎస్ ఏ కమిషన్ విడుదల చేసి డీలర్లకు భరోసా ఇచ్చారు

## మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నేతలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర చౌకదరల దుకాణ దారుల సంఘాల సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు గిరిజారావు ఆధ్వర్యంలో ఎపి సచివాలయం నందు మంత్రి నాదెండ్ల మనోహర్ కమిషనర్ సౌరభ్ కి ఎన్ ఏఫ్ ఎస్ ఏ కమిషన్ విడుదల గురించి కృతజ్ఞతలు తెలిపారు. నగదు బదిలీ కార్యక్రమాన్ని ఎపిలో రద్దు చేయాల్సిందిగా ప్రస్తుత కమీషన్ సరిపోవటం లేదని దశాబ్దకాలంగా డీలర్లకు ఖర్చులు భారం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో డోర్ డెలివరీ విధానం అమలు లో అదనపు ఖర్చు లతో అప్పులు చేస్తున్నారని మన ప్రభుత్వం మా ప్రభుత్వం గా పని చేస్తున్నామని తెలియజేశారు.కమీషన్ పెంపు పై త్వరలోనే సంబంధిత అధికారులతో డీలర్ల కమిటీల సమావేశం నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి మనోహర్ ని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం ఎస్ గిరిజారావు, అదనపు కార్యదర్శి అంజయ్య వంగపాటి, బాపట్ల జిల్లా నాయకులు యన్ నాగరాజ్ , గుంటూరు జిల్లా నాయకుల డి క్రిష్ణ కిషోర్ , ఎన్టీఆర్ జిల్లా నాయకులు యం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాంకరీ మాత కళ్యాణం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు మండలం లాలుపురం గ్రామంలోని శ్రీ శాంకరి సమేత సిద్ధి గణపతి షిరిడి సాయిబాబా ఆలయం వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శాంకరీ మాత భవాని శంకర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగగా జరిపారు. చౌడవరం శ్రీ లలితా పీఠం వ్యవస్థాపకులు శర్మ జి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకారాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నేడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం వేమవరంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మహాశివరాత్రి కీ భక్తులకు దర్శనమిస్తారు నమః శివాయ జై బ్రాహ్మం నామంతో గ్రామాల్లో ప్రతిధ్వనిస్తుంది శివాలయాలు బ్రాహ్మంగారి దేవాలయాలు విద్యుపాలతో అలంకరించారు మహాశివరాత్రి కీ బ్రాహ్మం గారి కళ్యాణోత్సవం నిర్విహిస్తారు దేవుడు అనుగ్రహముతో దేశం రాష్ట్ర లో మంచి వర్షాలు తో సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో తులతూగాలని భక్తులుకోరుకుంటారు అన్ని చెన్నాయపాలెం గ్రామ పౌరోహితులు జానపాటి సీతారామశర్మ బ్రాహ్మంగారి అర్చకులు బ్రహ్మాచారి తెలిపారు.

## గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ గా పదవీ స్వీకారం చేసిన వందనా దేవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ తొలి మహిళా చైర్ పర్సన్ గా భీమనేని వందనా దేవి శనివారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కోటేశ్వర రావు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ, శాసన సభ్యులు గల్లా మాధవి, డా. బూర్ల రామాంజనేయులు, కన్నా లక్ష్మీ నారాయణ, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా తదితరులు హాజరయ్యారు.

## వ్యవసాయ రంగాన్నే దెబ్బతీసే విధంగా రాష్ట్ర బడ్జెట్
## రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్




**గుంటూరు మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగాన్నే దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు అవలంబిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ శనివారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే పండిన పంటలకు మద్దతు ధరలు లేక రైతాంగం అప్పుల్లో కూరుకుపోయిన ఈ పరిస్థితుల్లో ధరల స్థిరీకరణ నిధి బడ్జెట్లో 3000 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉంది కేవలం 500 కోట్లు మొక్కుబడిగా కేటాయించడం దారుణం అన్నారు. బడ్జెట్లో కేటాయింపుల్లో కేవలం ఒక్క శాతం మాత్రమే అభివృద్ధికి కేటాయించిందన్నారు. పంటల బీమా పథకం ద్వారా రైతులను ఆదుకోవాల్సి ఉండి దాని ఊసే లేదన్నారు. రైతుల రుణాలుకు 0 శాతం వడ్డీ కేటాయింపులు లేవు. కౌలు రైతులను ఆదుకునే ఎటువంటి పథకం లేకపోవడం మోసం చేయటమే అన్నారు. దీని పర్యవసానంగా తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

### బలహీనతలు తగ్గించుకుని.. బలాలపై దృష్టి సారించాలి

## అప్పులను పెంచి ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసే బడ్జెట్ - సిపియం



**గుంటూరు మేజర్ న్యూస్:** అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇప్పటికే అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా ఉన్న రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలోకి నెట్టేదిగా ఉందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ ఎత్తున బడ్జెట్లు కేటాయించాల్సిన రాజధానికి కేవలం 6000 కోట్లు కేటాయించారు. విద్యుత్తు, విద్య, ప్రజా సంక్షేమంకి సంబంధించిన నిధులలో గత ఏడాది కంటే కోత విధించారన్నారు. ఆ మేరకు విద్యుత్ చార్జీల పెంపుదల చేసే అవకాశం ఉందని, విద్యా రంగంలో సౌకర్యాలు దెబ్బతింటాయని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు తదితర విషయాల్లో విద్యార్థులకు నష్టం చేకూరుతుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలలో కోత విధించే అవకాశం వుందన్నారు. సాక్షాత్తు ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామీణ అభివృద్ధికి గత ఏడాదితో పోల్చితే ఒక శాతం నిధులు తగ్గించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధికి నోచుకోని దుర్భర పరిస్థితుల్లో ఇది గ్రామీణ అభివృద్ధిని మరింతగా దెబ్బతీస్తుందన్నారు. వ్యవసాయ ధరల స్థిరీకరణ నిధికి కేటాయింపులు 1200 కోట్ల నుండి 500 కోట్లకు తగ్గించారని, ఇది రైతులను మార్కెట్ మాయాజాలానికి బలి చేయడమే అవుతుందన్నారు. కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో వారిని ఆదుకునేందుకు కనీస ప్రస్తావన కూడా చేయలేదు అన్నారు. ప్రతి ఏటా జనవరిలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్న కూటమి ప్రభుత్వ వాగ్దానం గురించి ఎక్కడ ప్రస్తావన లేదని, నిరుద్యోగ భృతి గాని, మహిళలకు నెలకు 1500 రూపాయలు పథకం అమలు గురించి గానీ నోరు విప్పలేదన్నారు. కష్టజీవులైన అంగన్ వాడీ, ఆశ, యానిమేటర్లు తదితర స్కీమ్ వర్కర్లు మరియు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుదల, ప్రభుత్వ ఉద్యోగుల 12వ పిఆర్సి ప్రకటన గాని, గత బకాయిల చెల్లింపు గురించిన ప్రస్తావన లేవీ లేవన్నారు. ఇది ఉద్యోగులు కార్మికులను తీవ్ర నిరాశకు గురిచేస్తుందని, మొత్తంగా ఈ బడ్జెట్ జిల్లాలోని ప్రజానీకం మొత్తం నిరుత్సాహానికి గురి చేసేదిగా ఉందన్నారు.

## ఈ నెల 17 న జరిగే రణభేరి కార్యక్రమం విజయవంతం చేయాలి

**-పి ఆర్ సి కమీషన్,ఐ ఆర్ వెంటనే ప్రకటించాలి.**
**-యూటీఎఫ్ మహిళ కార్యదర్శి స్వరూపదేవి.**




**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు,29% ఐ ఆర్ తో పాటు డిఏ బకాయిలు, పెండింగ్ లో ఉన్న ఆర్థిక పరమైన డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ మహిళ కార్యదర్శి స్వరూపదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు తదితర డిమాండ్ల సాధన కొరకు ఈ నెల 17 వ విజయవాడ నగరంలో తలపెట్టిన రణభేరి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు రణభేరి సన్నాహాలకు సంబంధించి పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం యూటీఎఫ్ కార్యాలయం లో నిర్వహించిన పిడుగురాళ్ల, గురజాల ప్రాంతీయ శాఖల సమావేశం లో స్వరూప దేవి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకు పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు ఊసే లేదన్నారు. ఉపాధ్యాయులు సమస్యల సాధనకు ఈ నెల 17న విజయవాడలో జరిగే రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా యూటీఫ్ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాసింపీరా ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. జిల్లా సహాధ్యక్షులు జెవిడి నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలపై పోరాడే ఏకైక సంఘం యూటీఫ్ అని రణభేరి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి కోరారు. అనంతరం రణభేరి పోస్టర్స్ ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వట్టెపు నాగేశ్వరరావు,శ్రీనివాసరావు, జమాల్ , మండల బాధ్యులు ఆనంద్ కుమార్,రాజారావు,యేషయ్య, జి. వి.శ్రీనివాసరావు, మస్తాన్ వలి,వాసు,మహిళ కార్యదర్శులు యామిని దేవి, సుబ్బలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెజవాడ దుర్గమ్మకు సారె సమర్పించిన మంగళగిరి శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, మంగళగిరి శ్రీ శివభక్త మార్కండేయ వంశీకులు బెజవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి చేనేత పట్టు వస్త్రాలను సారెగా సమర్పించారు. మంగళగిరిలో భక్త మార్కండేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేనేత మగ్గాలపై వారం రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఈ పట్టు వస్త్రాలను ప్రత్యేకంగా తయారు చేయించారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి చేనేత పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మార్కండేయ ట్రస్ట్ సభ్యులు పవిత్ర నేత పట్టు వస్త్రాలు, పసుపు--కుంకుమ, గాజులు, విభూది, ఫల--పుష్పాలు తదితరాలను 11 సాంప్రదాయ వెదురు పల్లెములలో పెట్టుకొని ఆలయానికి చేరుకున్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) గారి అధ్యక్షతన ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. తదుపరి మల్లేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించి, స్వామివారికి చేనేత శ్వేత పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదపండితుల ఆశీర్వచన అనంతరం శివభక్త మార్కండేయ వంశీకులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ భక్త మార్కండేయ వంశీకుల తరపున వ్యవస్థాపక ట్రస్టీలు చిల్లపల్లి మోహనరావు, అందే నాగప్రసాద్ దంపతులు పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు దంపతులు, టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, మార్కండేయ ట్రస్ట్ సభ్యులు దామర్ల నాగమణి వెంకట నరసింహ, గంజి చిరంజీవి దంపతులు, గుత్తికొండ ధనుంజయరావు దంపతులు ,అందె సత్యనారాయణ దంపతులు, కనకదుర్గ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు జీవీ నాగేశ్వరరావు, అవ్వారు శ్రీనివాసరావు (బుల్లెబ్బాయి), రామనాథం శ్యామ్ , పూర్ణ,గుత్తికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చార్వకాశ్రమంలో 34వ నాస్తిక మేళ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** నాస్తిక సమాజం ఆధ్వర్యంలో 34వ నాస్తిక మేళా శనివారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నిడమర్రు రావణ మైదానం చార్వాకాశ్రమంలో ప్రారంభమైంది. తొలుత నాస్తిక సమాజం జెండా ఎగురవేసి నాస్తికులకు హేతువాదులకు,భౌతిక వాదులకు, మానవతావాదులకు సమాజ హితం కోసం కృషిచేసిన శాస్త్రవేత్తలకు నివాళు లర్పించారు. మతవాదుల చేతిలో హత్య గావించబడ్డ అమరవీరులకు నివాళి అర్పించారు. అనంతరం ప్రారంభమైన నాస్తిక మేళాలో వైజ్ఞానికతకు మత భావాలకు పొసగని మైత్రి అనే అంశం పైన డాక్టర్ జయకుమార్ మాట్లాడుతూ... వియత్నాం వంటి చిన్న దేశం మత రహిత దేశంగా అభివృద్ధిలో ఎంతో ముందుకు వెళ్లిందని, మనిషి ఆలోచన నుండి వచ్చేది భాష. భాష నీరైతే ఆలోచన పడవ అని అన్నారు. శాస్త్రవేత్తలు సత్యం కోసం శ్రమిస్తారు కానీ మతవాదుల లాగా దాడులు చేయరని అన్నారు. ప్రాచీన భారతంలో చార్వకం అనే అంశం పైన ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ... వేదాలు నేర్చుకోవడం అంటే బట్టి పట్టడం, అంతేకానీ అందులో ఉన్న జ్ఞానం ఏమీ లేదని నాటి చారువాకుల నుండి చెప్తున్నప్పటికీ మత వాదులు భౌతిక దాడులు చేస్తున్నారు. నేటి ఈ సభలకు విచ్చేసిన అందరూ 2600 సంవత్సరాల క్రితం చార్వాకులు చేసిన పోరాటానికి వారసులని గుర్తు చేశారు. వేదాలను తిరస్కరించడమే కాకుండా బ్రాహ్మణిజాన్ని, బ్రాహ్మణీయ వ్యవస్థను పూర్తిగా వ్యతిరేకించింది కేవలం చార్వాకులే అని అన్నారు. చార్వాక సిద్ధాంతం ప్రజల్లో ఒకరి నుండి ఒకరికి తరతరాలకు చేరుకుందని అన్నారు. భారతదేశం ఆధ్యాత్మిక దేశం కాదని అన్నారు. ఆధిభౌతిక వాదులు చార్వాకులు ఆత్మ పరమాత్మ పునర్జన్మ దేవుడు మూఢనమ్మకాలను తిరస్కరించారని అన్నారు. పురాణ ప్రలాపం అనే అంశం పైన లక్ష్మి రెడ్డి దాచేస్తే దాగని సత్యం జీవ పరిణామం అనే అంశం పై, కట్ట సత్య ప్రసాద్ శాస్త్రీయ దృక్పథ ప్రచారంలో అవలంబించాల్సిన విధానాలు అంశం పై, డాక్టర్ సిహెచ్ రవికుమార్ డాక్టర్ శరత్ తరగతులు నిర్వహించారు. మనిషి తనం తప్ప ఏమీ తెలియని వట్టి చేతుల మనిషి చార్వక రామకృష్ణ అనే పుస్తకాన్ని డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి, సిహెచ్ శివారెడ్డి ఆవిష్కరించారు. నాస్తిక మేళాకు రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు, హేతువాదులు, నాస్తికులు, మానవతావాదులు, ప్రగతిశీల వాదులు, హక్కులనేతలు, ప్రజా సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. నాస్తిక మేళాలో అన్ని రకాల సాహిత్య పుస్తకాలు అందుబాటులో ఉంటాయని సాహితీ ప్రియులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.






# ఆర్.వి.ఆర్ ఌ జె.సి.లో ఎన్.సీ.సీ 'సి' సర్టిఫికెట్ పరీక్షలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక ఎన్‌సీసీ 'సి' సర్టిఫికెట్ పరీక్షలు ఆర్.వి.ఆర్ ఌ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 14 మరియు 15 తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్నాయి. గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన మొత్తం 858 మంది సీనియర్ డివిజన్ మరియు సీనియర్ వింగ్ (బాలురు, బాలికలు) క్యాడెట్లు ఈ పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షల మొదటి రోజు భాగంగా శనివారం నాడు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించగా, క్యాడెట్లకు డ్రిల్ టెస్ట్, వెపన్ ట్రైనింగ్ టెస్ట్, కమ్యూనికేషన్ టెస్ట్, ఫీల్డ్ క్రాఫ్ట్ ఌ బ్యాటిల్ క్రాఫ్ట్ టెస్ట్, మ్యాప్ రీడింగ్ టెస్టను నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా క్యాడెట్ల శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, యుద్ధ విన్యాసాలపై అవగాహన మరియు సమన్వయ నైపుణ్యాలను పరీక్షించారు. రెండవ రోజు అయిన ఫిబ్రవరి 15న క్యాడెట్లకు రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఎన్‌సీసీ 'సి' సర్టిఫికెట్ పరీక్షలు క్యాడెట్ల భవిష్యత్ కెరీర్‌కు అత్యంత కీలకమైనవిగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ అధికారులు, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్లు, పరీక్ష నిర్వహణ సిబ్బంది పాల్గొని పరీక్షలను పర్యవేక్షించారు. కార్యక్రమానికి ఆతిథ్యమిస్తున్న ఆర్.వి.ఆర్ ఌ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాడెట్లు క్రమశిక్షణతో పరీక్షల్లో పాల్గొంటూ ఎన్‌సీసీ స్ఫూర్తిని ప్రతిబింబించారని అధికారులు అభినందించారు. ఎన్.సి.సి క్యాడేట్లు దేశభక్తికి, సమాజ సేవకు మారుపేరుగా సమాజంలో కొనియాడబడాలని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. పేర్కొన్నారు. క్యాడేట్ల ఉజ్వల భవిష్యత్తుకు ఇటువంటి పోటీ పరీక్షలు దోహద పడతాయని కళాశాల సెక్రటరీ ఌ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్‌డడి డైరెక్టర్ డా.కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ఌ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి అధికారులు, గుంటూరు గ్రూప్ అధికారులు పాల్గొన్నారు.

# ఆజాద్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

## - పది లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభం




**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణంలోని ఆజాద్ నగర్, 31వ వార్డులో పది లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని మాచర్ల పట్టణ జనసేన నాయకులు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, ఆజాద్ నగర్ ప్రాంతంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతోనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో రోడ్ల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ సీసీ రోడ్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. అదేవిధంగా, జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని నాయకులు కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, జనసేన పార్టీ నాయకులు బూస రామాంజనేయులు, షేక్ మదీన్, దాసరి వినోద్, షేక్ ఫరూక్, మూరబోయిన శ్రీహరి, లాల్ కృష్ణ, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.